**U1S2 TRANSCRIPT**

**శిక్షణ యొక్క అవసరాలు మరియు ప్రణాళిక**

రక్తహీనత నివారణ పై ఆన్ లైన్ శిక్షణలో పాల్గొనే వారందరికీ  శుభాకాంక్షలు.

సర్వీస్ ప్రొవైడర్ గా శిక్షణ అవసరాలను అర్థం చేసుకోవడం మరియు సమర్థవంతంగా శిక్షణను నిర్వహించడానికి ప్రణాళికను రూపొందించడం ముఖ్యం.

మనము మూడు విభాగాలలో శిక్షణ తీసుకోవాల్సిన అధికారులను గుర్తించి జాబితాలో చేర్చాలి. రక్తహీనత నివారణ అమలు చేస్తున్న నోడల్ విభాగాలు మహిళా శిశు అభివృద్ధి శాఖ (DWCD), ఆరోగ్యశాఖ  మరియు విద్యా శాఖ. అంగన్ వాడి టీచర్లు, ఇంటిగ్రేటెడ్  చైల్డ్ డెవలప్ మెంట్  సర్వీస్ (ICDS) సూపర్వైజర్లు, చైల్డ్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు (CDPOలు) మరియు ICDS రాష్ట్రస్థాయి అధికారులు, ఆరోగ్యశాఖ ANMలు మరియు ఆశా కార్యకర్తలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు (DMHOలు), మాతాశిశు ఆరోగ్యం కార్య నిర్వహణాధికారులు, వైద్యాధికారులు, విద్యాశాఖలోని ఉపాధ్యాయులు, బ్లాక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ లు, కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్ లు, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ లు, రాష్ట్ర అధికారులు  మొదలైన వారిని శిక్షణ తీసుకోవాల్సిన వారి జాబితాలోకి చేర్చాలి.

సవరించిన RCH శిక్షణ నిబంధనల ప్రకారం శిక్షణ బడ్జెట్ అంచనా వేయాలి.

ఇప్పుడు మనం శిక్షణ ప్రణాళికలోని దశలు చూసుకుందాం.

మొట్టమొదటగా శిక్షణ భారం నిర్ణయించడం. ఇది  అతి ముఖ్యమైనది. భారాన్ని నిర్ణయించాక సరిపడా నిధుల కోసం NHM PIP లో ప్రతిపాదన చేసుకోవాలి.

మూడవ దశలో శిక్షణ భారాన్ని బ్యాచ్ లుగా విభజించాలి. PIP ఆమోదం అయిన పిమ్మట రికార్డు అఫ్ ప్రొసీడింగ్స్ (ROP)  ద్వారా నిధుల విడుదల  నాలుగవ దశ.

చివరగా రాష్ట్రం, జిల్లాలు, బ్యాచ్ ల వారీగా శిక్షణను నిర్వహించాలి.

శిక్షణ భారాన్ని లెక్కిస్తున్నప్పుడు, ఒక్కో విభాగం నుండి కనీసం ఇద్దరు పాల్గొనేలా చూడాలి.

ఎవరైనా నామినేటెడ్ అధికారి శిక్షణకు రాలేకపోతే, కనీసం ఒక్కరైనా హాజరు కావాలి. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మరియు స్వచ్ఛంధ సంస్థలు మరియు ఇతర విభాగాలు శిక్షణ నిర్వహణలో పాల్గొనవచ్చు.

బడ్జెట్ అంచనాను అర్థం చేసుకోవడానికి ఒక ఉదాహరణ ఇవ్వబడినది

శిక్షకుల శిక్షణ (TOT) కోసం రాష్ట్ర స్థాయిలో శిక్షణ భారం లెక్కించినట్లుగా జిల్లా స్థాయిలోనూ, బ్లాక్ స్థాయిలోనూ అదే విధానాన్ని అనుసరించాలి.

ప్రతి బ్యాచ్ లో 30 మంది పాల్గొనేలా చూడడం ద్వారా చివరి వరకు నాణ్యమైన శిక్షణ ఇవ్వబడుతుంది.

ఇప్పుడు మనం సాంకేతిక విభాగాలను చూసినట్లయితే, మొత్తం శిక్షణ టూల్ కిట్ ను వివిధ భాగాలుగా విభజించడం జరిగింది. వీటిలో కొన్ని సాంకేతిక విభాగాలు సప్లై చైన్ నిర్వహణ, డాష్ బోర్డు శిక్షణ, పర్యవేక్షణ మరియు సమీక్ష మొదలైనవి. ఈ సాంకేతిక విభాగాలలో ఒక్కో విభాగంలో శిక్షణ పొందడానికి వేర్వేరు వ్యక్తులను ఎంచుకోవాలి. ఉదాహరణకు సప్లై చైన్ నిర్వహణ శిక్షణకు ప్రాంతీయ స్టోర్ నిర్వహణాధికారులు మరియు స్టోర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు. అదేవిధంగా రక్తపరీక్ష మరియు చికిత్స విభాగం కింద వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, ANMలు మరియు సంచార ఆరోగ్య బృందాలు శిక్షణ పొందాలి.

ఈ విధంగా ప్రణాళికను చేస్తే, శిక్షణను పర్యవేక్షించడం సులభం అవుతుంది.

ఈ విభాగంలోని ముఖ్యాంశాలు:

- ముందుగా శిక్షణాభారాన్ని గుర్తించి, ఒక్కో బ్యాచ్ కు 30 మంది పాల్గొనే విధంగా విభజించాలి.
- అంచనా వేయబడిన శిక్షణా బడ్జెట్ సవరించబడిన RCH శిక్షణ నిబంధనల ప్రకారం ఉండాలి.
- అభివృద్ధి భాగస్వాములు మరియు NGOలు మరియు మంత్రిత్వ శాఖలోని ముఖ్య అధికారులు శిక్షణ నిర్వహణ మరియు ఇతర ఏర్పాట్ల నిమిత్తము చర్చల కోసం పాల్గొనాలి.

ధన్యవాదములు.